తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 22 సంచిక : 295 | బుధవారం అక్టోబర్ 02 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


నిలకడగా రజనీకాంత్ ఆరోగ్యం



8 లో..

ఇదండీ..కబురు..




# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

» ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం
» పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు
» ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు



2 లో

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 1

మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం.

# బిజెపి దీక్షతో కాంగ్రెస్‌లో భయం

## ఇందిరాపార్క్ వద్ద దీక్షలో ఎంపి అర్వింద్

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 1



2 లో

బీజేపీ చేపట్టిన రైతుదీక్షతో కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రైతు దీక్ష కొనసాగుతోంది. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ 24 గంటల నిరంతర దీక్షలో ఉన్నారు. వీరి దీక్షకు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. మంగళవారం ఉదయం ఇందిరాపార్క్ వద్దకు చేరుకున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ దీక్షకు మద్దతుతెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీక్షపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారని... ఆయనకు వయసు మీద పడిందంటూ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ప్రాంతీయ పంటలను విస్మరించారని.. ఇప్పుడు రేవంత్ అదే ఫాలో అవుతున్నారని మండిపడ్డారు. హైడ్రాపై హైకోర్ట్ మొట్టి కాయలు వేసిందన్నారు. ముస్లింల ఇండ్లను ముట్టుకోలేదు. చుట్టాలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ పార్టీ నేతలను ముట్టుకోలేదు. కాంగ్రెస్ టార్గెట్ అంతా హిందువులే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

బతుకమ్మ, దసరా ఉత్సవాలకు

# విస్తృత ఏర్పాట్లు చేయండి

– రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ

– వరంగల్ నగర మేయర్, జిల్లా కలెక్టర్, సిపి, అధికారులతో మంత్రి సమీక్ష

కబురు న్యూస్,వరంగల్, అక్టోబర్ 1



02

బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరిమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జిడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో కరీమాబాద్ రంగలీల మైదానం(ఉర్సు గుట్ట) లో సద్దుల బతుకమ్మ, దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగర మేయర్ గుండు సుధారాణి, నగర పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే లతో కలసి సమీక్షించి సమర్ధ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటామని వారి సౌకర్యార్థం




# తప్పుడు వాగ్దానాలతో తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్



370 ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామన్న పార్టీ మేలు చేస్తుందా

కుటుంబాన్ని బలోపేతం చేసుకోవడమే దాని లక్ష్యం

హర్యానా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

కబురు న్యూస్, చండీగఢ్, అక్టోబర్ 1

హస్తం పార్టీ అన్ని తప్పుడు వాగ్దానాలే చేస్తుంటుందని కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాల్వాల్‌లో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న ప్రధాని ప్రతిపక్షంపై నిప్పులు చెరిగారు. దేశం కోసం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ కాంగ్రెస్ వ్యతిరేకించింది. అయోధ్య నిర్మాణంలోనూ అడ్డు చెప్పింది. జమ్మూకశ్మీర్‌లో పూర్తి స్థాయిలో రాజ్యాంగాన్ని అమలు చేయాడాన్ని వ్యతిరేకించింది. పార్లమెంట్, విధాన సభల్లో మహిళలకు రిజర్వేషన్లను నిరాకరించింది. కాంగ్రెస్.. దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. కానీ, తమ కుటుంబాన్ని మరింత బలోపేతం చేయడానికి శ్రమించిందని కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల్లోని దేశభక్తిని నాశనం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ప్రజల్లో యూనిటీ ఎంత బలంగా ఉంటే.. కాంగ్రెస్ గెలుపు కూడా అంతే అసాధ్యం అని భావిస్తోంది. అందుకే దేశభక్తుల ఐక్యతను నాశనం చేసేందుకు ఆ పార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. రాష్ట్రంలో భాజపా పదేళ్లుగా అధికారంలో ఉందని, ఇక ప్రజలు తమకు అధికారం అప్పగిస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. గతంలో మధ్యప్రదేశ్ విషయంలోనూ ఇదే విధంగా అపోహ పడింది. కాంగ్రెస్ పార్టీ తప్పుడు వాగ్దానాలు చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ ఇదే చేసింది. హరియాణాలోనూ తన వ్యూహాన్ని అమలు చేయాలని చూస్తోంది. వారి కుట్రను మనమంతా భగ్నం చేయాలని మోదీ పేర్కొన్నారు. కేంద్రం రద్దు చేసిన ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువస్తామని కాంగ్రెస్ చెబుతోంది. కానీ, పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని (పీవోకే) వెనక్కి తీసుకొస్తామని ఎన్నడైనా చెప్పిందా..?పాకిస్థాన్‌కు మద్దతుగా ఉండే ఆ పార్టీ.. హరియాణా ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించగలదా..? అని ప్రశ్నించారు. కాగా.. హరియాణాలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఆయా పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఎన్నికలకు కొద్ది సమయమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి.

# మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

» మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

» ఎమ్మెల్యేలతో కలసి అంబర్‌పేటలో పర్యటన

» బాధితులకు భరోసా ఇచ్చిన బిఆర్ఎస్ నేతలు

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 1



2 లో

: మూసీ ప్రక్షాళన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సర్వే, కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హైదరాబాద్‌లో లక్షలాది మందికి నిద్రలేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఇండ్లు కూల్చుతరోనని ప్రజలు ఆవేదనలో ఉన్నారని చెప్పారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక పరిధి తులసీరామ్ నగర్‌లో మూసీ ప్రాంత వాసులను మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, సుధీర్ రెడ్డితో కలిసి కేటీఆర్ పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓట్లు వేసిన వారిపై సీఎం పగపట్టారన్నారు. గరీబోళ్లంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నరని, వాళ్ల బతుకులను ఆగం చేయాలని చూస్తున్నాడని విమర్శించారు. మూసీమే లూఠో.. దిల్లీ మే బాంటో అనేది కాంగ్రెస్ నినాదమని విమర్శించారు. మీ ఇండ్ల మీదకు బుల్డోజర్ వస్తే కంటె అడ్డుపెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి కాదు.. ఆయన తాత వచ్చినా ఏమీ చేయలేరన్నారు. రాష్ట్ర

# హైదరాబాద్‌లో డిజె సౌండ్‌లపై నిషేధం

» నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

» ఉత్తర్వులు ఇచ్చిన కమిషనర్ సివి ఆనంద్



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 1

హైదరాబాద్‌లో డిజె సౌండ్‌లపై పోలీసులు నిషేధం విధించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారి తీస్తున్న డీజేలపై హైదరాబాద్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

02

# పెట్రోల్ బంకులను కూడా హైడ్రా కూల్చివేయాలి

▲ హైడ్రాపై మీ హైడ్రామా ఆపండి

▲ హైడ్రాపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది

▲ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



02

కబురు న్యూస్,సిద్ధిపేట అక్టోబర్ 1

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తాజాగా హైడ్రాపై మరోసారి స్పందించారు. మంగళవారం ఆయన సిద్ధిపేట జిల్లా తొగుట మండలం తుక్కపూర్ లోని మల్లన్న సాగర్ ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమంగా పలు పెట్రోల్ బంకులు వెలిశాయని, వాటిపై కూడా హైడ్రా కొరడా ఝుళిపించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఇటు పలు ప్రైవేట్ కాలేజీలను కూడా అక్రమంగా ఏర్పాటు చేసి, వాటిని నడిపిస్తున్నారని.. వాటిపై కూడా హైడ్రా ఫోకస్ చేసి,

# సంపాదకీయం

## ప్రమాదకర యుద్ధక్రీడ

ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడితో ఏడాది క్రితం అక్టోబర్ 7న పశ్చిమాసియాలో చెలరేగిన హింసాత్మక సంఘర్షణ ఇప్పుడు మరో మలుపు తీసుకుంది. ముస్లిమ్‌లలోని షియా వర్గానికి చెందిన తీవ్రవాద హెజ్బొల్లా బృందానికి 32 ఏళ్ళుగా సారథ్యం వహిస్తున్న అధినేత హసన్ నస్రల్లాను భీకర గగనతల దాడుల ద్వారా ఇజ్రాయెల్ మట్టుబెట్టిన తీరు ఒక్కసారిగా అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. లెబనాన్‌లోని ఇటీవలి పేజర్లు, వాకీటాకీల పేలుళ్ళ ఉదంతం మరువక ముందే ఇజ్రాయెల్ మరోసారి తన గూఢచర్య, సైనిక సత్తా చాటిన వైనం ముక్కున వేలేసుకొనేలా చేసింది. లెబనాన్‌లో తాత్కాలిక కాల్పుల విరమణకు అమెరికా, ఫ్రాన్స్‌లు గురువారం పిలుపునిచ్చినప్పుడు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ దాన్ని సమర్థిస్తున్నారనే అందరూ భావించారు.ఒక్క రోజు గడిచిందో లేదో... ఒకపక్క న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ సమావేశం సాగుతుండగానే, మరోపక్క నెతన్యాహూ మాత్రం బీరుట్‌పై వైమానిక దాడికీ, హెజ్బొల్లా అధినేతను మట్టుబెట్టడానికీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు. ఎవరెన్ని చెప్పినా, ఐరాసలో ఎన్ని తీర్మానాలు చేసినా ఘర్షణను కొనసాగించాలనే ఇజ్రాయెల్ మంకుపట్టుతో ముందుకు పోతున్నట్టు తేటతెల్లమైంది. చిత్రమేమిటంటే, లెబనాన్‌లో కాల్పుల విరమణను బయట తోసిపుచ్చిన నెతన్యాహూ ప్రైవేటుగా మాత్రం అందుకు అంగీకరించారు. అమెరికా, ఫ్రాన్స్ అధికారులు సైతం చెప్పినమాట అదే. తీరా దాడులు మాత్రం నెతన్యాహూ కొనసాగించారు. కొన్ని నెలలుగా ఆయన తీరు అంతే. అమెరికాకు నచ్చే మాటలు పైకి చెబుతారు. కానీ, చివరకు మాత్రం తాను ఏదనుకుంటే అదే చేస్తున్నారు. అమెరికా సైతం పైకి శాంతి వచనాలు చెబుతున్నా, ఇజ్రాయెల్‌కు ఆయుధాల సరఫరా ఆపలేదు. ఆ ఆయుధాలను వాడుకుంటూ ఇజ్రాయెల్ పేట్రేగిపోతుంటే ఆపుతున్నదీ లేదు. ఇప్పటికే కొన్ని వేల మంది గాజాలో ప్రాణాలు కోల్పోయారు. గత వారంలో లెబనాన్‌లోనూ వెయ్యిమంది మరణించారు. అక్కడి జనాభాలో దాదాపు అయిదోవంతు మంది నిర్వాసితులయ్యారు. భవనాలపై బాంబు దాడులకు జడిసి, ప్రజలు వీధుల్లో నిద్రిస్తున్న పరిస్థితి. గగనతలం నుంచి బాంబులు ఆగలేదు. భూమార్గంలోనూ ముప్పు తప్పదన్న భయం తప్పడం లేదు. మరోపక్క ఇజ్రాయెల్ చేపట్టిన పని ఇంకా పూర్తి కాలేదని ఆ దేశ ప్రధాని ప్రకటించడంతో ఈ తలనొప్పి తగ్గేలా లేదు.అలాగని హెజ్బొల్లా అధినేత మరణానికి యావత్ లెబనాన్ బాధపడుతోందని అనలేం. తీవ్ర హింసకు పాల్పడి, ఎందరి మరణానికో కారణమైన నస్రల్లా పట్ల లెబనాన్, ఇజ్రాయెల్, సిరియా సహా పలు ప్రాంతాల్లో ప్రజానీకానికి పెద్దగా ప్రేమ ఏమీ లేదు. అరబ్ ప్రపంచంతో పాటు సాక్షాత్తూ లెబనాన్‌లో సైతం ఆయన మరణానికి సోషల్ మీడియాలో పెద్దయెత్తున ఆనందం వ్యక్తం కావడం గమనార్హం. సిరియన్ నియంత బషర్ అల్%-%అసద్‌తో చేతులు కలిపి తమ వద్ద ప్రజాస్వామ్య ఉద్యమాన్ని హెజ్బొల్లా అణిచివేయడంతో వారిలో ఆగ్రహం నెలకొంది. అందుకే ఈ రకమైన భావన వ్యక్తమైంది. లెబనీస్ ప్రభుత్వం ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించి, తద్వారా లెబనీస్ సైన్యం హెజ్బొల్లా చేతుల్లోని దక్షిణ లెబనాన్‌పై నియంత్రణ సాధించి, సరిహద్దు వెంట శాంతి నెలకొల్పాల నేది వారి అభ్యర్థన. నిజానికి, ఇజ్రాయెల్‌తో యుద్ధం తాము కోరుకోకపోయినా, ఇరాన్ ఆదేశాలతో లెబనీస్‌ను నస్రల్లా దీనిలోకి లాగారని వారి వాదన. ఇలాగే సాగితే గాజా భూఖండం లాగా బీరుట్ సైతం ధ్వంసమవుతుందనీ, అంతర్యుద్ధం మళ్ళీ వస్తుందనీ లెబనీయుల భయం. ముందు ఇజ్రాయెల్, సౌదీ అరేబియా మధ్య సంబంధాలు సాధారణస్థితికి రావడం ముఖ్యం. అందుకు సౌదీలూ సిద్ధమే! కాకపోతే, రెండు దేశాల ఏర్పాటనే పరిష్కార సూత్రంతో పశ్చిమ తీరం లోని పాలెస్తీనా అథారిటీతో చర్చలు జరిపేందుకు ఇజ్రాయెల్ ముందుకు రావాలన్నది వారి షరతు. వ్యవహారం అక్కడే పీటముడి పడింది. ఇరాన్‌కు నెతన్యాహూ హెచ్చరిక, హెజ్బొల్లా నేత హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఇరాన్ సుప్రీమ్ లీడర్ అయతొల్లా ఖమేనీ ప్రతిజ్ఞ, ఇరాన్ అండతో పెచ్చరిల్లుతున్న ఇతర వర్గాల వ్యవహారం... అంతా చూస్తుంటే ఇక ఇది అంతులేని కథే! నిజానికి, లెబనాన్, గాజాల్లోని తీవ్రవాద వర్గాలను హతమార్చాలనే ఇజ్రాయెల్ సైనిక విధానం వల్ల తాత్కా లిక లాభాలే తప్ప, శాశ్వత ప్రయోజనం ఉండదు. ఆ మధ్య సాక్షాత్తూ ఇరాన్ రాజధాని టెహరాన్‌లో హమాస్ నేత ఇస్మాయిల్ హనీయే, ఇప్పుడు బీరుట్‌లో హెజ్బొల్లా అధినేత, వెంటనే అదే గ్రూపులోని మరో కీలక నేత నబిల్ కౌక్... ఇలా పలువురిని ఇజ్రాయెల్ చంపేసింది. కానీ ఇలాంటి సంస్థల్లో ఒకరు పోతే మరొకరొస్తారు. పైగా ఇజ్రాయెల్ దూకుడు వల్ల ఇరాన్‌లోని కొత్త సంస్కరణవాద సర్కారూ చేసేదేమీ లేక, తీవ్రంగా ప్రతిస్పందించక తప్పదు. అప్పుడు ముడి మరింత బిగుస్తుంది. అగ్రదేశాల స్వార్థం, ప్రపంచ శాంతికి కృషి చేయాల్సిన అంతర్జాతీయ సంస్థల సంపూర్ణ వైఫల్యం ఈ దీర్ఘకాలిక సమస్యకూ, ఏడాదిగా ఆగని మారణహోమానికీ కారణం.

## బిజెపి దీక్షతో కాంగ్రెస్‌లో భయం

మొదటిపేజీ తరువాయి

బెదిరించడం , బ్లాక్ మెయిల్ చేయడం రేవంత్ నైజమన్నారు. 2 పంటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయం చేశారన్నారు. గుజరాత్ ఆదాయం మోదీ హయాంలో ఎంత పెరిగిందో తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పైసలు ఎలా సంపాదించాలనే ధ్యాసనే ఉందంటూ విమర్శలు గుప్పించారు. లిక్కర్ స్కామ్‌లు చేసి జైళ్లల్లోకి వెళ్లారన్నారు. కేసీఆర్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల్లో ఉంటాడో పీకుతాడో తెలియదంటూ కామెంట్స్ చేశారు. కేటీఆర్, కవితల మోసం చూసి ఎవ్వరూ కూడా ఓటు వేయరన్నారు. మొన్నటి వరకు ముసలోడు కేసీఆర్ ఉండే ఇప్పుడు ఆయన వయస్సు 74. ఇక ఇతనితో ఏం కాదు అంటూ ఎంపీ ధర్మపురి అరవింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా... రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిర పార్క్ వద్ద 24 గంటలుగా బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ నిరంతర దీక్ష చేస్తున్నారు. రుణమాఫీ సగంమందికి కూడా పూర్తి చేయలేదని బీజేపీ ఆరోపిస్తోంది. వెంటనే అందరికీ 2 లక్షల రుణమాఫీ చేయాలని కమలం పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. రైతు భరోసా, బోనస్ కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా.. బీజేపీ దీక్షపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారు. బీజేపీ పాలిత రాష్టాల్లో ఎక్కడైనా రుణమాఫీ చేశారా అని మంత్రి ప్రశ్నించారు. కేంద్రం రైతుల ఆదాయం రెట్టింపు చేసిందా అని మంత్రి తుమ్మల అడిగారు. మంత్రి తుమ్మల వ్యాఖ్యలకు మహేశ్వర రెడ్డి, ఈటల కౌంటర్ ఇవ్వనున్నారు. ఈరోజు ఉదయం 11 గంటలకు 24 గంటల దీక్షను బీజేపీ నేతలు విరమించనున్నారు.

## మూసీ ప్రక్షాళన పేరుతో లూటీ

మొదటిపేజీ తరువాయి

మూసీ పరివాహక ప్రాంత వాసులను అడవిలోకి పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు కడతామంటూ కూల్చుతున్నారని చెప్పారు. పేదల ఇళ్లు కూల్చుతుంటే ఈ ప్రాంత ఎంపీ ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడపలుక్కున్నారా? అని అడిగారు. పేదలకు కష్టం వస్తే అండగా ఉండేవాడే దేవుడని అన్నారు. రేవంత్ రెడ్డి నీవు మొగోడివైతే నీవు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బ్రోకర్లు విడగొట్టే ప్రయత్నం చేస్తారని, మన హక్కులను లాక్కునే హక్కు ఎవరికీ లేదన్నారు. మీకోసం బీఆర్ఎస్ తరఫున కోర్టులో కొట్లాడుతామని భరోసానిచ్చారు.

# మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు. ఈ కూల్చివేతలపై స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్పందించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. మా ఇళ్లు కూల్చడానికి మీరు ఎవరు..? ఇళ్లు కూల్చి ఇక్కడ పార్కులు కడతారా..? అని ప్రశ్నించారు. కాగా.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌ను వరదల నుంచి రక్షించేందుకు, ఆక్రమణకు గురైన మూసీ నది పరివాహక ప్రాంతాలను పునరుద్ధరించి, కాలుష్య కోరల నుంచి మూసీని కాపాడేందుకు ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది.అధికారులు ముందుగా మూసీ నది ఎఫ్‌టీఎల్ పరిధిని సర్వే చేశారు. అందులో దాదాపు 16 వేల నివాసాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు తేలింది. అందులో పేద, మధ్యతరగతి వారు నివసిస్తున్నారు. దీంతో ప్రభుత్వం.. మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా ఎఫ్‌టీఎల్ పరిధిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేదలకు ఉచితంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించింది. అందుకోసం ఇప్పటికే జీఓ కూడా జారీ చేసింది. అయితే డబుల్ బెడ్రూమ్‌లు ఎవరికి ఇవ్వాలనే దానిపై తాజాగా రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. గుర్తించి ఇళ్లపై గుర్తులు వేశారు. కాగా... ఇటీవల మూసీ నది పరివాహక ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చే ఇళ్లను గుర్తించి వాటిపై పెద్ద అక్షరాలతో పెయింట్ వేసిన విషయం తెలిసిందే. అయితే తమ ఇళ్లను కూల్చి వేస్తారంటూ ఆందోళన చెందిన స్థానిక ప్రజలను అధికారులపై తిరగబడ్డారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ పలువురు స్థానికులు ఆందోళనకు దిగారు. మూసీ రివర్ బెడ్‌లో ఉన్న ఇళ్లు, వాటి యాజమానుల వివరాలు నమోదు చేసేందుకు వచ్చిన అధికారులను పలు ప్రాంతాల్లో నివాసితులు అడ్డుకున్నారు. చివరకు భారీ పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ అధికారులు ఇళ్లపై మార్క్ వేశారు. ప్రస్తుతం మరికొన్ని ప్రాంతాల్లో కూడా మార్క్ సర్వే ను అధికారులు కొనసాగిస్తున్నారు. పోలీసు భద్రత మధ్యే ఈ సర్వే సాగుతోంది. కూల్చివేయాల్సిన ఇళ్లకు అధికారులు మార్క్ వేస్తున్నారు. అక్కడి ప్రజలు ఇళ్లు ఖాళీ చేసిన వెంటనే అధికారులు ఆ ఇళ్లను కూల్చివేయనున్నారు.

# పెట్రోల్ బంకులను కూడా హైడ్రా కూల్చివేయాలి

మొదటిపేజీ తరువాయి

'హైడ్రాపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. హైడ్రా విషయంలో లేనిపోని ఆరోపణలు చేసి తెలంగాణను అల్లకల్లోలం చేసే యోచనలో కేటీఆర్, హరీశ్ రావులు కుట్రలు పన్నుతున్నారు. అందుకే వారు ఆందోళనల పేరుతో హైడ్రామా చేస్తున్నారు. హైదరాబాద్ లోని కూకట్ పల్లిలో కొంతమంది బీఆర్ఎస్ నేతలకు కాలేజీలు, పెట్రోల్ బంకులు అక్రమంగా ఉన్నాయి. వాటిన్నిటినీ పేదల పేర్లతో అక్రమంగా నిర్వహిస్తున్నారు. వీటిపై కూడా హైడ్రా ఫోకస్ పెట్టి, కూల్చివేయాలి. చెరువులను, నాలాలను, ప్రభుత్వ భూములను రక్షించాలనే మంచి ఉద్దేశంతో హైడ్రాను ప్రభుత్వం ప్రారంభిస్తే బీఆర్ఎస్ నేతలు కావాలనే విష ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా, అవమానకరంగా పోస్టులు పెడుతున్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురయ్యాయి. వారి పాలనలో ఏ పని జరగాలన్నా కమీషన్లు కంపల్సరీ. మీరు ఎక్కడా కూడా కమీషన్లు తీసుకోలేదని.. కేటీఆర్, హరీశ్ రావు ప్రమాణం చేయగలరా..?' అంటూ మైనంపల్లి సవాల్ విసిరారు. 'హైడ్రాపై హరీశ్ రావు మాట్లాడుతుంటే నాకు నవ్వొస్తుంది. కోల్లగురులో పేదల ప్రజల ఇళ్లను బుల్డోజర్లతో హరీశ్ రావు స్వయంగా కూల్చివేయించాడు. ఇప్పుడు తాను సుద్దపూస లెక్క హైడ్రా బుల్డోజర్లకు అడ్డం పడుకుంటా అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. మీ పాలనలో రైతులను పోలీసులతో కొట్టించారు. ఆ ఘనత రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే దక్కింది. హైడ్రా బాధితులకు పరిహారం ఇవ్వాలంటూ హైడ్రామా చేస్తున్న హరీశ్ రావు.. మల్లన్న సాగర్ నిర్వాసితుల గోడును కూడా పట్టించుకోవాలి. గత బీఆర్ఎస్ పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించదు. కాంగ్రెస్ ప్రభుత్వమంటేనే పేదల ప్రభుత్వం. పేదల కోసం మేం ప్రాణాలివ్వడానికైనా ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు . పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ఇష్టానుసారంగా రాష్ట్రాన్ని దోచుకుంది. మూడోసారి కూడా అధికారంలోకి వచ్చేందుకు గత అసెంబ్లీ ఎన్నికల్లో విచ్చల విడిగా డబ్బును ఖర్చు చేసింది. ఆ తరువాత జరిగిన ఎంపీ ఎన్నికల్లో కూడా ఇష్టానుసారంగా డబ్బులు ఖర్చు చేసింది. పాపం వెంకట్రామిరెడ్డిని మెదక్ ఎంపీగా పోటీ చేపించి బలి పశువును చేశారు. ఆ ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డితో రూ. 250 కోట్ల వరకు ఖర్చు పెట్టించారు' అని ఆయన అన్నారు.

# హైదరాబాద్‌లో డిజె సౌండ్‌లపై నిషేధం

మొదటిపేజీ తరువాయి

డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని 100కు భారీ సంఖ్యలో ఫిర్యాదులు రావడంతో సమీక్షించిన పోలీసులు.. డీజేలపై నిషేధం విధించాలని నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నగర పరిధిలో ఇకపై మతపరమైన ర్యాలీల్లో ఎలాంటి డీజేలనూ ఉపయోగించకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భారీ శబ్దాలతో డీజేలు పెట్టి సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ మార్గదర్శకాలు జారీ చేశారు. అయితే సౌండ్ సిస్టమ్‌లను మాత్రం పరిమిత స్థాయిలో అనుమతిస్తున్నట్లు వెల్లడించారు. సౌండ్ సిస్టమ్ పెట్టడానికి కూడా పోలీస్ క్లియరెన్స్ తప్పనిసరని స్పష్టం చేశారు. నాలుగు జోన్లలో సౌండ్ సిస్టమ్‌లు పెట్టడానికి డెసిబిల్స్‌ను నిర్దేశిస్తూ కొత్త మార్గదర్శకాలు జారీ చేశారు. జనావాసాల ప్రాంతంలో ఉదయం 55 డెసిబెల్స్‌కు మించి పెట్టరాదని తెలిపారు. అలాగే రాత్రి వేళల్లో 45డెసిబెల్స్‌కు మించరాదని హుకుం జారీ చేశారు. మతపరమైన ర్యాలీల్లో బాణసంచా కాల్చడం పూర్తిగా నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరైనా డీజేలు పెట్టినా, సౌండ్ సిస్టమ్స్ పరిమితికి మించి పెద్దపెద్ద శబ్దాలతో హంగామా చేసినా ఐదు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.లక్షల జరిమానా విధిస్తామని తెలిపారు. పదే పదే నిబంధనలు ఉల్లంఘిస్తే రోజుకు రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తామని నగర పోలీసులు హెచ్చరించారు. వినాయక చవితి, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు సహా బతుకమ్మ వంటి పండగలకు డీజేలు పెట్టడం అనేది ఈ రోజుల్లో సర్వసాధారణం అయిపోయింది. అయితే దీని వల్ల కొంత మంది ఇబ్బందులకు గురవుతున్నారని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు భారీ శబ్దాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్తున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారు పరిమితికి మించిన శబ్దాలతో తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు, వినికిడి సమస్యలు, అలాగే ఆస్పత్రుల్లో ఉన్న రోగులు సైతం భారీ శబ్దాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థలు సైతం ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు. అందుకే డీజేలను నిషేధిస్తున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టమ్‌లు మాత్రం పరిమితి మించకుండా వాడుకోవచ్చని చెప్తున్నారు. నిబంధనలు అతిక్రమించకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగులు నిర్వహించుకోవాలని హైదరాబాద్ పోలీసులు చెప్తున్నారు. డీజేల అంశంపై ఇటీవల బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాజా సింగ్, పాషాఖాద్రీ, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాచకొండ సీపీ సుధీర్ బాబుతో పాటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. డీజేలపై నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ సీవీ ఆనంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెండేళ్లుగా డీజేలతో పెద్ద ఎత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతుందని, ఈ సారి శృతిమించి జరిగిందని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆరా తీశారని సీపీ తెలిపారు. డీజేలపై నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

మొదటిపేజీ తరువాయి

బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రెపు డెక్క తొలగించాలని, ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు. బతుకమ్మ ఆట స్థలాల వద్ద ప్రతిరోజు శుభ్రం చేయాలని మునిసిపల్ అధికారులను సూచించారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలీలా మైదానంలో అంగరంగ వైభవంగా జరుపుకొనే వేడుకలకు దసరా కమిటీ కోరిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.తగినంత లైటింగ్ పారిశుద్ధ్యం మంచినీటి సౌకర్యం, సీటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, మహిళ పురుషుల పోలీసులతో పటిష్ట పోలీసు బందోబస్తు, సిసి కెమెరాల ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా, నగరం నలుమూలల నుండి ప్రజలు వచ్చేలా టిఎస్ఆర్టిసి ద్వారా బస్సుల ఏర్పాటు, పార్కింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్ లు, అగ్నిమాపక యంత్రం ఏర్పాటు, ఆయా చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తెలంగాణ సంప్రదాయం, సాంస్కృతి ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన అంతర్గత రహదారులలో గుంతలను పూడ్చాలన్నారు. ఏలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అంకిత భావంతో ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అన్ని విభాగాల అధికారుల సహకారంతో పండుగల ఏర్పాట్లను విజయవంతం చేయాలని బల్దియా కమిషనర్ ఆయా విభాగాలతో ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయడానికి తగు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. లైటింగ్, డస్టింగ్, బల్దియా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో గుర్రపు డేక్క తొలగింపు, గతంలో మాదిరిగా ఆలయాలకు లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు సద్దుల బతుకమ్మ పండుగ వరకు చెరువుల్లో గుర్రపు డెక్క సకాలంలో తొలగింపుతో పాటు ప్రణాళిక ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయుటకు జీడబ్ల్యూఎంసి ముందుకు వెళుతున్నదని అన్నారు. మంత్రివర్యుల సూచన మేరకు బల్దియా తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను సమీక్షించుకొని ఏమైనా అసంపూర్తిగా మిగిలియున్న పనులు ఉంటే కమీషనర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటారని బల్దియా తరపున అదనపు ఏర్పాట్లు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని నగర పరిధిలోని చెరువుల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు సూచనలు చేశారని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ దసరా నిర్వహించుకొనుటకు శాఖల అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బల్దియా సంబంధిత శాఖల అధికారులతో ఆయా పనులు త్వరితంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుటకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు భారీ వాహనాలు ప్రధాన రహదారిపై రాకుండా మళ్లించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, డిసిపి సలీమా, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, పోలీస్, ఇరిగేషన్ ఎన్పీడీసీఎల్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, తదితర శాఖల అధికారులు, కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపూరి సంజయ్, మెడిది మధుసూదన్,సందీప్ రంగశాయిపేట దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణ చందర్, రాంమూర్తి, కరుణాకర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి... ఆలయ ధర్మకర్త పరిగే శంబురెడ్డి



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

బాన్సువాడ పట్టణంలోని విద్య జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో ఈనెల మూడో తేదీ నుండి 13 తేదీ వరకు జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పరిగి శంభురెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు పంచామృత అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, అగ్ని ప్రతిష్ట,దేవి హోమం, లలితా సహస్రనామాల కార్యక్రమం మంత్రపుష్పం కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు కాశి సంతోష్ శర్మ, సహాయ అర్చకులు విజయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు భక్తులు దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## ముస్సిపల్ కార్యాలయంలో కార్మికులకు వైద్య పరీక్షలు



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం స్వచ్ఛత ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ఆధ్వర్యంలో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు బాగుంటేనే సమాజం బాగుంటుందని, పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడమే మా అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కీర్తి, సమీ,,కౌన్సిలర్లు రమాదేవి రాజా గౌడ్, బాడీ శ్రీనివాస్, వెంకటేష్, నాయకులు ఏజాస్, అలీమోద్దిన్ బాబా కిరణ్, హకీమ్, నర్సు గోండ, నార్ల ఉదయ్,మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి... కోర్టు జడ్జి టిఎస్పి భార్గవి



- శ్రమదానం నిర్వహించిన న్యాయవాదులు..

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

బాన్సువాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మంగళవారం మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జడ్జి టిఎస్పి భార్గవి న్యాయవాదులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి పాటించినట్లయితే ఎటువంటి అనారోగ్యాలు దరిచేరన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణమూర్తి, న్యాయవాదులు ఖలీల్, రమాకాంత్, భూషణ్ రెడ్డి, రామ్ రెడ్డి, మొగులయ్య, హమీద్, కోర్టు సిబ్బంది శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి... ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్..

కబురు న్యూస్,బోధన్ అక్టోబర్01..



ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్ సూచించారు. మంగళవారం బోధన్ పట్టణ ఆటో యూనియన్ నాయకులకు, డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ట్రాఫిక్ సీఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు తమ వాహన పత్రాలు రిజిస్ట్రేషన్, లైసెన్సు, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సీఐ ట్రాఫిక్ అన్నారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ డ్రెస్ కోడ్ ధరించాలని, ఆటోల టాప్ లపై నెంబర్లు ఉండేలా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## పాఠశాలల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు







కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

బాన్సువాడ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పూలను తీసుకువచ్చి బతుకమ్మలుగా పేర్చి ఒక్క చోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడారు. పట్టణంలోని కొనా బాన్సువాడ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాఘవేంద్రరావు, తిరుమలాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీనివాస్, సోమేశ్వర్ లిబర్టీ ప్రైవేటు పాఠశాలలో సాయిలు, అభ్యాస, సన్ రైస్ పాఠశాలలో, సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే పండుగల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. దసరా సెలవుల్లో చిన్నారులు గ్రామాలలో నీటి కుంటలు చెరువుల వైపు వెళ్లకుండా జాగ్రత్త



వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, పురుషోత్తమ్, శ్రీనివాస్, సాయిలు, శ్రవణ్, శ్యామ్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు...

ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

కబురు న్యూస్,బోధన్ అక్టోబర్ 01..

రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని హున్సా, మందర్న, ఖాజాపూర్ గ్రామాలలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఐఏఎస్ తో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పర్యటించారు. కల్లాలలో ఆరబెట్టిన సోయాబీన్ పంటను పరిశీలించి, పంట దిగుబడి గురించి రైతులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 3న సోయా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.



కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని అన్నారు. దళారులకు విక్రయిస్తే తూకంలో, ధరలో మోసం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం సోయా పంటకు మద్దతు ధర 4,892 రూపాయలు చెల్లించడం జరుగుతుందని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దాము, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, రవి, సాలూర సోసైటీ చైర్మన్ జనార్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్, అల్లే రమేష్ తదితరులు ఉన్నారు.

## విజయసాయి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు...







కబురు న్యూస్, బోధన్ అక్టోబర్ 01..

బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో తయారుచేసిన బతుకమ్మలను విద్యార్థినులు తీసుకువచ్చి బతుకమ్మ ఆడారు. కన్నుల పండువగా పాఠశాల ఆవరణలో బతుకమ్మ వేడుకలు కొనసాగాయి. ముందుగా విశ్రాంత ఉపాధ్యాయురాలు, సామాజిక సేవ కార్యకర్త సరోజిని దేవి ని శాలువా తో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన బోధన్



మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకుల్ సంధ్య దామోదర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రత్యేకమైన పండుగ అని, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పూలను ఆరాధించే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఈ సందర్బంగా బతుకమ్మ వేడుకలను, దసరా



పండుగను ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, మేనేజర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి , అన్ని వర్గాల సంక్షేమ కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుంది..

వికసిత్ భారత్ లక్ష్యంతో.. దేశాన్ని విశ్వ గురువుగా తీర్చి దిద్దాలనే సంకల్పం తో పనిచేసే ప్రభుత్వం కేంద్రంలో ఉంది...

ప్రజ్ఞా భారతి రాష్ట్రజాయింట్ సెక్రెటరీ , ప్రముఖ చార్టెడ్ అకౌంట్ డి .నిరంజనా చారి...

వికసిత్ భారత్ లక్ష్యం గా, దేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలనే సంకల్పం తో పనిచేసే ప్రభుత్వం కేంద్రంలో ఉందని, దేశాభివృద్ధి అన్ని వర్గాల సంక్షేమం కోసం 2014 నుండి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ప్రజ్ఞాభారతి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ డి .నిరంజనా చారి తెలిపారు. సేవా మహా యజ్ఞం, వికసిత్ భారత్ లక్ష్య కార్యక్రమం లో భాగంగా బిజెపి జిల్లా శాఖ ప్రోగ్రాం కోఆర్డినేటర్ , జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మేధావుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ 2014 నుండి కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ప్రపంచంతోనే పోటీ పడుతుందన్నారు. అన్ని రంగాలను అభివృద్ధి చేయడానికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసం నిరంతర కార్యక్రమాలు చేపడుతూ ముందు కొనసాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం విజన్ తో పనిచేస్తుందని , ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా లాంటి వ్యాధికి వ్యాక్సిన్ ను భారతదేశం ప్రపంచదేశాలకుఅందించిందన్నారు 70ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఏప్పుడు లేనివిధంగా మేక్ ఇన్ ఇండియా దేశం ముందుకు దూసుకుపోతుందన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 2047 సంవత్సరం నాటికి దేశానికి స్వాతంత్రం లభించి 100 సంవత్సరాలు పూర్తవుతాయని, ఆనాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దాలనే సంకల్పంతో బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే విధంగా గత పదేళ్ల పాలనలో మోడీ ప్రభుత్వం అనేక చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు తీసుకుందన్నారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిళ్లపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , ప్రోగ్రాం కోఆర్డినేటర్ , జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, దండు కొమురయ్య, నాయకులు వంగల పవన్ , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, నరహరి లక్ష్మారెడ్డి, మియాపురం లక్ష్మణాచారి , సమి పర్వేజ్, తోపాటు పలువురు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని ఆహ్వానించిన దేవి ఉత్సవ కమిటీ...



కబురు న్యూస్,బోధన్ అక్టోబర్01..

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలకు విచ్చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని శక్కర్ నగర్ సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 11న నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి విచ్చేయాలని కోరారు. సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ప్రతినిధులు రామరాజు విష్ణువర్ధన్ రెడ్డి, అసని ఉదయ్ కుమార్, సాయి తదితరులు ఉన్నారు.

## ఇన్స్పైర్ ప్రవేట్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామ శివారులో గల ఇన్స్పైర్ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలలో భాగంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు పండుగల ప్రాముఖ్యత తెలియజేసేందుకు చిన్ననాటి నుండే వారిలో అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆధ్వర్యంలో పండుగల సంబరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది రకాల బతుకమ్మలను ఏర్పాటు చేసి బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం వినయ్, విద్యార్థినిలు, ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుటుంబాన్ని పరామర్శించిన పార్టీ ఇంచార్జ్ ఏనుగు



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందడంతో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి మంత్రి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాసరావు, నసురుల్లాబాద్ పార్టీ మండల అధ్యక్షుడు నందు పటేల్, బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

బాన్సువాడ పట్టణంలోని వాసవి ప్రైవేటు పాఠశాలలో మంగళవారం పాఠశాల విద్యార్థులు, పాఠశాల నిర్వాహకుల ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా విద్యార్థులు బతుకమ్మను పూలతో పేర్చి ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి శ్వేత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను చిన్ననాటి నుండే విద్యార్థులకు తెలియజేసేందుకు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడం జరిగిందన్నారు. పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. దసరా సెలవుల్లో విద్యార్థులు గ్రామాలలో నీటి కుంటలు, చెరువుల వద్దకు వెళ్లరాదని బతుకమ్మ దసరా పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి శ్వేత, మేనేజ్మెంట్ సంధ్య రాణి, కరస్పాండెంట్ విజయ్ కుమార్, ఉపాధ్యాయిని బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురు బసంత్ స్మారకార్థం సీనియర్స్ క్రికెట్ టోర్నమెంట్

కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

బాన్సువాడ పట్టణానికి చెందిన సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ గురు బసంత్ జ్ఞాపకార్థం ఈనెల 6న 40 సంవత్సరాల పైబడిన సీనియర్ క్రికెట్ క్రీడాకారుల టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు పంతులు నరేష్ తెలిపారు. పట్టణంలో ఒకప్పుడు మంచి క్రికెటర్లకు గుర్తింపు పొందిన క్రికెట్ క్రీడాకారులందరినీ మరొకసారి ఒకే వేదిక పైకి తీసుకురావడానికి మరియు ఉపాధ్యాయుడిగా క్రీడాకారుడిగా గురు బసంత్ చేసిన సేవలను మరొక్కసారి గుర్తు చేసుకోవడానికి ఈ టోర్నమెంట్ లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బాన్సువాడ పట్టణంతోపాటు మండలంలోని సీనియర్ క్రికెట్ క్రీడాకారులందరూ ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల ఆరో తేదీన ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ టోర్నమెంట్ నిర్వహించబడుతుందన్నారు. పట్టణంలోని ఒకప్పటి భగత్ క్రికెట్ క్లబ్, రైజింగ్ స్టార్ క్రికెట్ క్లబ్, ఎలెవన్ స్టార్ క్రికెట్ క్లబ్, శ్రీరామ క్రికెట్ క్లబ్,ఎంసిసి క్రికెట్ క్లబ్ లలో క్రికెట్ ఆడిన ప్రతి క్రీడాకారుడు తమ తమ టీముల ద్వారా కూడా పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9440095566 వాట్సాప్ నంబర్ కు సంప్రదించాలని ఆయన తెలిపారు..

## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం... విద్యుత్ అధికారి రవీందర్



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,అక్టోబర్ 01 :



నిజామాబాద్ పట్టణంలోని నగరవాసులకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు నూతన హౌసింగ్ బోర్డ్ ఉప కేంద్రంలో డి5 సెక్షన్ పరిధిలో పవర్ ట్రాన్స్ఫారం చార్జ్ చేయడం జరిగిందని, నగరంలోని కంటేశ్వర్,విద్యుత్ నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ,మారుతి నగర్, తారకరామ నగర్, హైదరాబాద్ బైపాస్ రోడ్,ఆర్మూర్ రోడ్,చంద్రశేఖర్ కాలనీ, కస్తూరి గార్డెన్,బంగారు మైసమ్మ, డాక్టర్స్ కాలనీ,హౌసింగ్ బోర్డ్ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు మెగావాట్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ ఛార్జ్ చేయడం జరిగిందన్నారు. నగరంలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని, వినియోగదారులు విద్యుత్ పొదుపుగా వాడుకొని ఆదా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పివి రాజేశ్వరరావు, అధికారులు శ్రీనివాసరావు, ఏడి తోట రాజశేఖర్, అసరుద్దీన్, నటరాజ్, చంద్రశేఖర్ ,సునీత, గంగ శేఖర్ నిజాముద్దీన్, గంగారం, రామ్ గోపాల్ విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పూలతో బతుకమ్మను పేర్చి ఒకచోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి పాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్ననాటి నుండే పండుగల ప్రాముఖ్యత తెలియజేసేందుకు బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని, పూల ప్రాముఖ్యత, సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందర్, ఉపాధ్యాయినిలు ఇందిరా,సవిత, ఉపాధ్యాయ బృందం బాలరాజ్, గోపాల్, శ్రీనివాస్, లక్ష్మణ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన తోట వసంత్ కుమార్



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన తోట వసంత్ కుమార్ ఇటీవల విడుదలైన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ లో జిల్లా మొదటి ర్యాంకు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా జిల్లాస్థాయిలో రెండవ ర్యాంకు రెండు ఉద్యోగాలు సాధించారు. తోట వసంత్ కుమార్ భవిత కేంద్రంలో ఐఇఆర్పి గా విధులు నిర్వహిస్తూనే కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1

టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్లోని గాంధీభవన్లో నిర్వహించిన రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ ల సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ మాట్లాడుతూ సమీక్ష సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కార్పొరేషన్ చైర్మన్లు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, కార్పొరేషన్ ద్వారా ప్రజలకు అందే సేవలను గుర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందేలా పనిచేయాలనీ సూచించారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఆయన తెలిపారన్నారు. టీపీసీసీ అధ్యక్షుని ఆదేశానుసారం నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయడమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ యువజన ఉత్సవాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల హవా

జాతీయ యువజన ఉత్సవాల సందర్భంగా, జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో జాతీయ స్థాయి విజేతలుగా నిలిచారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని, యస్.బి.ఐ.టి. విద్యార్థులు సైన్స్ మేళా విభాగంలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలను గెలుచుకోవడం ఎంతో హర్షనీయమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.. జి. ధాత్రి మాట్లాడుతూ మా విద్యార్థుల ప్రాజెక్టులు సాంకేతికతను నవ సమాజ శ్రేయస్సుకు వినియోగపడేలా రూపొందించడం గర్వనీయమని తెలిపారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 1**
బాన్సువాడ పట్టణంలోనీ ఆదర్శ పాఠశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగు రంగు పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మను ఉపాధ్యాయులు విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్,సంతోష్ కుమార్, ఉపాధ్యాయ బృందం తుకారం, బాబు సింగ్,ఆదిత్య, సౌజన్య, నవనీత, సంగీత,రేఖ, నాసియా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయోల ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు...






**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్01..**
బోధన్ పట్టణంలోని లయోల ఉన్నత పాఠశాల విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం పాఠశాల ఆవరణలో రంగురంగుల పూలతో చేసిన బతుకమ్మలను విద్యార్థినులు పేర్చి ఆనందోత్సవాల నడుమ బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాల్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలి

**– కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి వీ.సీ ద్వారా సమీక్ష....**





**కబురు న్యూస్,నిజామాబాద్,అక్టోబర్ 01 :**
%రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రయోగాత్మకంగా ఈ నెల 3 వ తేదీ నుండి పైలెట్ ప్రోగ్రామ్ కింద చేపట్టనున్న ప్రయోగాత్మక సర్వేను పక్కాగా జరిపించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, నగరాలు, పట్టణ ప్రాంతాల విస్తరణకై ప్రతిపాదనలు, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల సత్వర పరిష్కారం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు కోసం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి, సీ.ఎస్ శాంతికుమారి సమీక్ష జరిపారు. డిజిటల్ కార్డుల జారీకై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు గ్రామాలలో ప్రయోగాత్మక సర్వే నిర్వహించాలన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్ర్కూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని కలెక్టర్లకు మార్గనిర్దేశం చేశారు. ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా జరిపించాలని, ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి క్షేత్రస్థాయిలో సర్వే తీరును నిశితంగా పరిశీలన చేయాలన్నారు. కాగా, సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫోటోను సేకరించడం తప్పనిసరి కాదని, ఫోటో కోసం ఎవరిని కూడా ఒత్తిడి చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి రోజు ఒక్కో బృందం 30 నుండి 40 కుటుంబాలకు సంబంధించిన సర్వేను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుని, గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పైలెట్ సర్వే పూర్తయిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ సర్వే ప్రక్రియను తీరును పరిశీలించేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక స్పెషల్ ఆఫీసర్ చొప్పున రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలలో పర్యటిస్తారని అన్నారు.కాగా, భూముల క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పొంగులేటి కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని, నిబంధనలకు లోబడి ఉన్న దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా చూడాలన్నారు. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా అర్హులైన వారికి కేటాయించేందుకు గాను లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు.లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను ఒకటిరెండు రోజుల్లోనే పంపిస్తామని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అన్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సన్నరకం,దొడ్డు రకం ధాన్యాలకు వేర్వేరుగా కేంద్రాలను నెలకొల్పాలని,ఈ నెల 15 వ తేదీ నాటికి ప్రతి మండలంలో కనీసం ఒక కొనుగోలు కేంద్రాన్ని తప్పనిసరి ప్రారంభించాలని, ధాన్యం దిగుబడులను అనుసరిస్తూ,అన్ని ప్రాంతాలలో రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తింపజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రతి కేంద్రంలోనూ అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఎలాంటి సమస్యలు,ఇబ్బందులకు తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్,నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్,రాజాగౌడ్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలివేములవాడలో నిన్న మల్లయ్య అనే వ్యక్తినీ హత్య చేసిన 5 గురు నిందితులు రిమాండ్ కు తరలింపు

**ప్రకటన విడుదల చేసిన వేములవాడ పట్టణ పోలీసులు**




నిన్న అనగా 29.12.2024 వేములవాడ పట్టణం భగవంత రావు నగర్ కి చెందినటువంటి మామిండ్ల మల్లయ్య అను వ్యక్తికి తన మొదటి భార్య పిల్లలతో ఆస్తి పంపకాల విషయంలో, తగాదాలు జరగడంతో, ఇది దృష్టిలో పెట్టుకొని అతని మొదటి భార్య పిల్లలు అయినటువంటి మామిండ్ల రాజు, అత్తిలి జమున, లంబ మౌనిక మరియు అల్లుళ్ళు అత్తిని రాజేందర్, లంబ బాలకృష్ణ ఈ ఐదుగురు కలిసి పథకం ప్రకారం మామిండ్ల మల్లయ్యను దారుణంగా చంపారు. అంతేకాకుండా మల్లయ్య యొక్క రెండవ భార్య అయినటువంటి పద్మను కూడా తీవ్రంగా గాయపరిచారు. దీంతో వేములవాడ టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేసి 24 గంటల్లో నిందితులను పట్టుకుని రిమాండ్ కి తరలించామని ప్రకటనలో తెలిపారు..

# అంధ కళాకారులకు ఆర్థిక సహాయం



**కబురు న్యూస్ (పాలకుర్తి ప్రతినిధి):**
పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన అంధ కళాకార సోదరులు మారోజు భీష్మా చారి, మారోజు శంకరాచారిలకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్పగిరి దాతల సహకారంతో మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. అంధ కళాకారుల జీవన స్థితిగతులపై డాక్టర్ రాపోలు సత్యనారాయణ రాసిన కథనం, పలు పత్రికలలో ప్రచురితమైన కథనాలు సామాజిక మాధ్యమం ఫేస్బుక్ లో వైరల్ అవగా పుష్పగిరి స్పందించి అంధ కళాకారుల ఇంటికి వచ్చి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దాతల సహకారంతో ఆర్థిక సహాయం అందజేసారు. అంధ కళాకారులకు దాతలు తేజ డైమండ్స్ అధినేత వంగాల శ్రీనివాస్, మదనపల్లి భాస్కరా చారి(రాయలసీమ), ఎం ఎన్ ఆచార్య, కందుకూరి రమేష్ ఆచారి, గడియారం నాగరాజు, అడ్వొకేట్ కమ్మరి హరికృష్ణ, మారోజు భీష్మాచారిల సౌజన్యంతో ప్రతి నెల ఆర్థిక సాయం అందిస్తామని, వారి పిల్లల చదువులకు కూడా తోడ్పడుతామని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వీరితో ప్రదర్శనలు ఇప్పించాలని, కళాకారుల పెన్షన్ మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్, జర్నలిస్ట్ జిలుకర తిరుమల్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక “బతుకమ్మ”




**-సుధా హైస్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ**

**కబురు న్యూస్ (పాలకుర్తి ప్రతినిధి):**
జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వివిధ పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధా హై స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక విజయ్ విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ ఉత్సవాల యొక్క విశిష్టతను వివరిస్తూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మను పేర్చడంలో పూల యొక్క విశిష్టతను, తొమ్మిది రోజులలో తొమ్మిది రకాల నైవేద్యాలతో బతుకమ్మను పూజిస్తారని అని అన్నారు. ముందస్తు బతుకమ్మలను విద్యార్థినీ విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ పాటలతో డాన్సులు చేస్తూ ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుధా ఫౌండర్, డైరెక్టర్ నీలిమ, టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రుల కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**కబురు న్యూస్ (పాలకుర్తి ప్రతినిధి):**
పాలకుర్తి మండలం, గూడూరు గ్రామం శివారు మూలమలుపు వద్ద అదుపుతప్పి అతివేగంగా వస్తున్న లారీ బోల్తా పడడంతో క్యాబిన్ లోని ముగ్గురు వ్యక్తులు, కూలిపనులకు వెళ్తున్న మహిళల పై పడడంతో పరిస్థితి విషమంగా ఉంది. శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాస్పిటల్ వైద్యులతో ఫోన్లో మాట్లాడి, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన రమేష్ భార్య రమ కూతురు రమ్యతో ఫోన్లో మాట్లాడి మానసికంగా ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

# రెడ్డి జేఏసీ ప్రజా ప్రతినిధుల సన్మాన మహోత్సవ సభ.



**రంగారెడ్డి జిల్లా కబురు న్యూస్,దినపత్రిక : అక్టోబర్ 1.**
ఈరోజు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మాన మహోత్సవ కార్యక్రమానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిగారి ని ఆహ్వానించిన రెడ్డి జేఏసీ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి లావణ్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ మౌనిక రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు లిక్కి అనురుద్ర రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు సంధ్య రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిరుదు రాజమల్లు 74 వ జయంతి వేడుకలు...







- సుల్తానాబాద్ పట్టణంలో బిరుదు రాజమల్లు విగ్రహం ఏర్పాటు...
- పారిశుధ్య సిబ్బందికి దుస్తువులు పంపిణీ ....
- ఎమ్మెల్యే విజయరమణ రావు:

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: రామగుండం: అక్టోబర్ 01:కబురు న్యూస్,**
పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు 74 వ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలో మంగళవారం రోజున రాజమల్లు నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు... అనంతరం రాజమల్లు జయంతి సందర్భంగా 55 మంది మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి దుస్తులు,చీరలు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ....**

సుదీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలు అందించిన రాజమల్లు విగ్రహాన్ని సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్డులో ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. మొదటి వర్ధంతి వరకు విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్ గా,సర్పంచ్ గా, ఎంపీపీగా, ఎమ్మెల్యేగా , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా రాజమల్లు సేవలందించి ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. రాజమల్లు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజమల్లు సతీమణి బిరుదు సుశీల, బిరుదు కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్మన్ బిరుదు సమతా కృష్ణ, మీ ప్రకాష్ రావు , అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, , పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వెగోలం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, దున్నపోతులా రాజయ్య, ఎండి రఫక్, చింతల రాజు,అమెర్శెట్టి రాయలింగు, కుమార్ కిషోర్, ఎండి మోబిన్ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మరోసారి ఆసుపత్రిలో చేరిన ఎమ్మెల్సీ కవిత

**కబురు న్యూస్, కొ ఆర్డినేటర్ హైదరాబాద్**



హైదరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత గచ్చిబౌలి ఏ ఐ జి ఆసుపత్రిలో చేరారు. వైద్యపరీక్షల కోసం ఆమె చేరినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ మద్యం కేసులో దీర్ఘకాలం పాటు తీహార్ జైల్లో ఉన్న సమయంలో ఆమె ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు.అప్పట్లో ఆమె చికిత్స తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మరోసారి ఆమె అనారోగ్య సమస్యతో నేడు ఆస్పత్రిలో చేరారు. సాయంత్రానికి వైద్య పరీక్షలు పూర్తికానున్నట్టు చెబుతున్నారు...

## సినిమా సెట్ అనుకుంటే పొరపాటే...

**దేవీ నవరాత్రోత్సవాలకు కాచాపూర్ లో వెలసిన సెట్...**

**కబురు న్యూస్,:శంకరపట్నం అక్టోబర్ 1**



సినిమా సెట్ అనుకుంటే పప్పులో కాలేసినట్టే పొరపాటేనని గ్రామంలో గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, కాచాపూర్ గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకొని ముందుగా పది రోజులపాటు దుర్గ దేవీ నవరాత్రి రాత్రోత్సవాలను నిర్వహించే ఆనవాయితీ కొనసాగుతుంది. దుర్గాదేవి భక్తులు అమ్మవారి విగ్రహాన్ని దసరా ముందు గ్రామాల్లో నెలకొల్పి, మాలలు ధరించి, అత్యంత భక్తిశ్రద్ధలతో 9 రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, 10 వ రోజున ఆయా గ్రామాల్లోని చెరువులలో కుంటలలో నిమజ్జనం చేస్తారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవం పురస్కరించుకుని, కాచాపూర్ గ్రామంలో సినిమా సెట్ తలపించే విధంగా అమ్మ మండపాని ఏర్పాటు చేశారు.

# మూసీ నది ప్రక్షాలనతో పాటు మంజీరా నదిని పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన

## మెట్టు శ్రీధర్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

**కబురు న్యూస్, దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరువులో మెట్టు శ్రీధర్ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూమూసీనది పక్షాలనతో పాటు గోదావరి ఉపనది అయినటువంటి మంజీరా నదిని కాలుష్యం బారినుండి రక్షించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, స్వచ్ఛ భారత్ పేరుతో కేంద్రప్రభుత్వం గాందీజయంతి రోజున పరిసరాలశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయమే గానీ భావితరాలకు సాగుకు తాగుకు ఉపయోగపడే మంజీరా నది హైదరాబాద్ నుండి నాలాల ద్వారావచ్చే నీరు కంపేనీలు విడుదలచేసే రసాయనాలు నక్కవాగుద్వారా ఇస్మాయిల్ ఖాన్ పేట్ పరిసరప్రాంతంలో మంజీరా నదిలో కలవడం జరుగుతుందని మెట్టుశ్రీధర్ అన్నారు ఈ నీరు చివరకు కామారెడ్డి జిల్లాపరిధిలోని నిజాం సాగర్లో కలుస్తుందని



ఈ నదిని రక్షించుకోకపోతే భవిష్యత్ ప్రశ్నార్థకమే అని మెట్టుశ్రీధర్ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది హైదరాబాద్ లోని కుంటలు చెరువులు రక్షించాలని ప్రభుత్వం హైడ్రా సంస్థను ఏర్పాటు చేసిందని మూసీ నది సుందరీకరణ కోసం లక్షల కోట్లు వెచ్చిస్తుందని హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉండి సాగు తాగునీటిని అందించే మంజీరా నది కాలుష్యం పై ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని కాలుష్యంభారినుండి మంజీరా నదిని రక్షించుకోవాల్సిన భాధ్యత ప్రభుత్వంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వాసులపై ఉందని మెట్టుశ్రీధర్ పేర్కొనడం జరిగింది, ప్రభుత్వం స్పందిచకపోతే తాను గ్రీన్ ట్రీబ్యునల్ ను ఆశ్రయించనునంట్లు మెట్టుశ్రీధర్ తెలిపారు రాజ్యంగంలోని ఆర్టికల్ 21జీవితం మరియు వ్యక్తిగత స్వేచ్ఛ అనే ప్రాథమిక హక్కు ప్రకారం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యంలేనటువంటి పరిసరాలను అందిచాలని నీటి కాలుష్యనివారణ చట్టం 1974 ను తుంగలో తొక్కడం భాధాకరమని మెట్టుశ్రీధర్ అన్నారు మూసీ నది పరిరక్షణ తరహాలో మంజీరా నది పరిరక్షణకు ప్రత్యేక బోర్డును ఏర్పాటుచేయాలని మెట్టుశ్రీధర్ అభిప్రాయపడటం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేసి మంజీరా నదిని కూడా పరిరక్షించి కావాల్సిన మరమ్మతులను చేస్తారని ప్రజల తరపున ఆశిస్తున్నాను.

# రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ జాయింట్ సెక్రటరీ ఐలయ్య...



**కబురు న్యూస్,:శంకరపట్నం అక్టోబర్ 1**
తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా చల్ల ఐలయ్య ఏకగ్రీవంగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు గణపతి రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సంఘ సమావేశాన్ని నిర్వహించి రాష్ట్ర సంఘం లో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన చల్ల ఐలయ్యను అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియామకం చేసినట్లు అధ్యక్షులు గణపతి రెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షుడి శుభాకాంక్షలు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తణుకు సురేష్, సభ్యులు గాజుల శ్రీనివాస్ రాష్ట్ర జిల్లా అసోసియేషన్ సభ్యులు ఐలయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి, తెలంగాణ రాష్ట్ర రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డికి, అందుకు కృషి చేసిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తనకు సురేష్, రాష్ట్ర జిల్లా సభ్యులకు ఐలయ్య కృతజ్ఞతలు తెలిపి, రా రైస్ మిల్లర్స్ సమస్యలపై అహర్నిశలు పోరాడుతానని ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ,సభ్యులు తదితరులు ఉన్నారు.

# మోటె చిరంజీవికి గౌరవ డాక్టరేట్...

**కబురు న్యూస్, హన్మకొండ:**
కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, గాయకుడి గా మరియు కాలమిస్ట్ గా రాణిస్తున్న మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గత 20 సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తూ 2017లో మదర్ ఫౌండేషన్ స్థాపించి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు, సామాజికవేత్తలకు, స్వచ్ఛంద సంస్థ సేవా ప్రతినిధులకు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి పలు అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. చిరంజీవి అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు సుమారు పది డాక్యుమెంటరీలను పొందుపరిచాడు. అన్నదాతకు ఆసరా, ఒత్తిడి లేని విద్యా, ఆత్మహత్యల నివారణకు యువతా మేలుకో వంటి డాక్యుమెంటరీలు ఎంతో




గుర్తింపును ఇచ్చాయి. ఇవే కాకుండా ప్రతి యేటా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రంగాలకు చెందినటువంటి కళాకారులకు, ప్రతిభ కనబరచి వారికి పలు అవార్డులు ఇస్తున్నారు. మదర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత మెగా వైద్య శిభిరాలు, రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ సేవలు అందిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా నూటాయాభై మంది వలస కూలీలకు నలభై అయిదు రోజుల పాటు భోజన వసతి మరియు వారు ఉండేందుకు వసతిని కూడా ఏర్పాటు చేశాడు. మోటె చిరంజీవి సాధారణ ప్రయివేటు అధ్యాపకుడు తనకు వచ్చిన జీతంలో కొంత భాగాన్ని ఖర్చుచేస్తూ ఈ విధంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ఆవశ్యకత తెలిపే విదంగా బతుకమ్మ పండుగ విడియో పాటలను రూపొందించారు. సమాజ హితం కోసం పనిచేస్తున్న సామాజికవేత్తకు హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమంలో స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ (యూఎస్ఎ) మదర్ ఫౌండేషన్ చైర్మన్ మోటె చిరంజీవిని గౌరవ డాక్టరేట్ తో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డును స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ ముఖ్య సలహాదారులు గూడూరు చెన్నారెడ్డి, స్ఫూర్తి సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ రమేష్ చేతులమీదుగా అందుకున్నారు.

# ఏ ఈ ఓల నిరసన....

## పని భారం అధికం... సహాయకులను నియమించాలి...





**కబురు న్యూస్, శంకరపట్నం అక్టోబర్ 1**
గ్రామాల్లో రైతులకు సేవలందించేందుకు గ్రామ విస్తరణ అధికారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామాల్లో సహాయకులను నియమించాలని విధులకు హాజరై నిరసన మంగళవారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఈవోలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన డిజిటల్ క్రాఫ్ట్ సర్వేను కస్టర్ లోని 1 ఏఈఓ 5 గ్రామాల నుండి 8 గ్రామాల వరకు రైతుల పూర్తి సమాచారాన్ని చేయాల్సి వస్తుందని సుమారు పదివేల ఎకరాలకు పైన డిసిఎస్ సర్వే చేయాలంటే గ్రామ విస్తరణ అధికారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రాష్ట్ర ఉన్నతాధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వము, అధికారులు పట్టించుకోవడంలేదని రాష్ట్ర వ్యవసాయ విస్తరణ అధికారుల ఐకాసా పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఏఈవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాళం సతీష్ జన్మదినోత్సవం వేయి మందికి అన్నదానం







**కబురు న్యూస్, ప్రతినిధి**

ఖమ్మం నాయబజార్ కళాశాల స్కూల్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నేత నాళం సతీష్ జన్మ దినోత్సవం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా నాళం సతీష్ పుట్టినరోజు పురస్కరించుకుని సుమారు వేయి మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు అల్లే సాయికిరణ్, షేక్ జానిమీయా మాట్లాడుతూలి తుమ్మల యుగేందర్ ఆశీస్సులతో నాళం సతీష్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు ముఖ్యంగా మున్నేరు వదర బాధితులకు నిత్యావసర వస్తువులు బట్టలు పంపిణీ లాంటి సేవకులతో పాటు ఆర్థిక సహాయం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటు అందరి మన్ననలు పొందిన వ్యక్తి నాళం సతీష్ అని కొనియాడారు ఈనేపథ్యంలోనే నేడు నాళం సతీష్ జన్మదినోత్సవం సందర్భంగా 46 47 48 డివిజన్ నందు నయాబజార్ కాలేజీ విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది నాళం సతీష్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకున్నారు ఈ సందర్భంగా నేడు జన్మదినోత్సవం జరుపుకున్న సతీష్ అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలోఫ్రెండ్స్ యూత్ వారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు..

# దామెర గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన సురేందర్ రెడ్డి







**ఎల్కతుర్తి కబురు న్యూస్, ప్రతినిధి**

దామెర గ్రామంలో కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఆవుల రాజు గారి తండ్రి గారు ఆవుల వెంకటయ్య గారు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,వెంకటయ్య గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు,అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.బివీరి వెంట బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి,నాయకులు పల్లెపాటి మధుకర్,అరేపల్లె వినోద్,మంతుర్తి శ్రీకాంత్ యాదవ్,సమ్మయ్య,అంబీరు శ్రీనివాస్,సుకినే సుధాకర్ రావు,కొమ్మిడి లచ్చిరెడ్డి,వంగ రవి,నరెడ్ల శంకర్,రగోత్తం రెడ్డి,శ్యాం సింగ్,రమేష్ యాదవ్,వేణు,రాజు తదితరులు పాల్గొన్నారు....

# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు::దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్







- వేములవాడ అభివృద్ధికి పకడ్బందీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- మొదటి దశలో 70 కోట్ల నిధులతో ప్రధాన ఆలయ విస్తరణకు శ్రీకారం
- భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు కృషి
- వేములవాడ ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై రివ్యూ నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ

ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి చైర్మన్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ విస్తరణ, అభివృద్ధి , సుందరీకరణ, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

వేములవాడ ఆలయాన్ని చారిత్రాత్మక, సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, చేపట్టే పనులు, వాటి స్థితిగతులు తదితరులు అంశాల పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ కు వివరించారు.

వేములవాడ కు 35 కిమి పరిసరాలలో ఉన్న కొండగట్టు, నాంపల్లి గుట్ట, సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇతర ఆలయాలు, కరీంనగర్ లోయర్ మ్యానేర్ డాం, ఎలగందుల ఫోర్ట్, అనంత సాగర్ వాటర్ ఫాల్స్, రామడుగు కోట మొదలగు పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, వేములవాడ పట్టణానికి ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. దేవాలయం చుట్టుపక్కల అందుబాటులో ఉన్న 36 ఎకరాల భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వేములవాడ రాజరాజేశ్వర ఆలయం సమీపంలో అందుబాటులో ఉన్న 36 ఎకరాల స్థలంలో వసతి గృహాలు, దేవస్థానం కార్యాలయం, పార్కింగ్ , క్యూ కాంప్లెక్స్, సాంస్కృతిక జోన్, బతుకమ్మ పండుగ నిర్వహణకు సాంస్కృతిక వేదిక, ఇతర అభివృద్ధి పనుల కోసం 275 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపోందించాలని అన్నారు.

ప్రస్తుతం అందించే ప్రతిపాదనలు ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకంలో వేములవాడ దేవాలయం ఎంపిక కావడం జరిగిందని, ఆ నిధులను సైతం సమర్ధవంతంగా వినియోగించుకుంటూ వేములవాడ పట్టణ ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వేములవాడ దేవస్థానానికి వచ్చే అత్యధిక రద్దీని అంచనా వేస్తూ అంతకుమించి రద్దీ వచ్చినప్పటికీ ఏర్పాట్లు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. వేములవాడ పట్టణంలోని బస్టాండ్, రాబోయే రైల్వే స్టేషన్ నుంచి దేవాలయానికి వచ్చే కనెక్టివిటీ రోడ్లు ఆధ్యాత్మిక శోభ ఉండేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరగాలని అన్నారు.

మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ఎక్కడ కూడా ఏ వర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఎటువంటి కార్యాచరణ చేపట్టవద్దని, మన ప్రాంతంలో కొనసాగుతున్న గంగా జమునా తహసిబ్ అదేవిధంగా కొనసాగేలా చూడాలని అన్నారు.

వేములవాడ పట్టణంలో దేవాలయాలకు వచ్చే విధంగా అవసరమైన రోడ్లు, ప్లాట్ ఫార్మ్ , జంక్షన్ సుందరీ కరణ, లైట్ల ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు 80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ప్రధాన దేవాలయ అభివృద్ధి 70 కోట్లతో చేపట్టాలని, దీనికి సంబంధించి ఆధ్యాత్మికతతో కూడిన ప్రణాళికలు ముందుగా తయారు చేయాలని అన్నారు.



అనంతరం పాత్రికేయులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సేవ ఆలయం ,దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఆలయ విస్తరణ పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, శృంగేరి పీఠ పెద్దల ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని, మొదటి దశలో ఆలయ విస్తరణ శ్రీకారం చుట్టామని, ఆధ్యాత్మిక శోభతో ఉండే విధంగా ఆలయ విస్తరణ పనులు చేస్తామని అన్నారు.

ఆలయ అభివృద్ధి పనులను శృంగేరి పీఠం పండితులు భక్తుల సూచనల మేరకు చేపట్టి ముందుకు వెళ్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో కిలోమీటర్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చిన జీఓ 149 రద్దు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

ఈ సమావేశంలో , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.ఈ సమావేశం లో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఆలయ అధికారులు, అర్కిటెక్ బృందం ప్రతినిధులు సూర్య నారయణ మూర్తి, ఆలయ పూజారులు. తదితరులు పాల్గొన్నారు....

# జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం కబురు న్యూస్, ప్రతినిధి**

జాతిపిత మహాత్మా గాంధీ జీవితం మనందరికీ స్ఫూర్తి అని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గాంధీ సత్యం, అహింస, సామరస్య విధానాలు మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరికీ మార్గదర్శకంగా నిలిచారన్నారు. స్వరాజ్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం నేటి సమాజంలోనూ స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. గాంధీ మహాత్ముడు తన సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. దేశ ప్రజలను శాంతి, అహింస, సత్యాగ్రహం వైపు నడిపించి, మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధింపజేశారని గుర్తుచేశారు. ప్రపంచ మానవాళికి అవసరమైన సిద్ధాంతాలను గాంధీజీ బోధించడమే కాకుండా, ఆ బోధనలను స్వయంగా ఆచరించి చూపారన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర సాధనకు కేసీఆర్ పోరాటం చేశారన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా, తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ గ్రామ స్వరాజ్యం సాధన కోసం నిరంతర కృషి చేసారని, పల్లెల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని గాంధీజీ కలలను కేసీఆర్ నిజం చేస్తూ, పల్లె ప్రగతి వంటి పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా గ్రామీణ సమాజంలో స్వావలంబనను ప్రోత్సహిస్తూ, పల్లెల అభివృద్ధి ద్వారా గాంధీ ఆశయాలను సాకారం చేస్తూ, నాడు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలిపారని తెలిపారు.మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం మనందరి బాధ్యత అని, ఆయన చూపిన మార్గం, సమాజంలో ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం నడిపిన ఉద్యమం ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను పాటిస్తూ, అహింస, శాంతి, సత్యం మార్గంలో మన ముందుకు సాగుదామని నామ పిలుపునిచ్చారు.

# దసరా ఉత్సవాలకు మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



**వరంగల్ కబురు న్యూస్, ప్రతినిధి**

**దసరా ఉత్సవాలకు మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవస్థానంలో అక్టోబర్ 3 నుండి 12 వరకు శ్రీ శారదీయ శరన్నవరాత్రి (దసర) ఉత్సవాలు ప్రతి సంవత్సరం లాగే అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ఈఓ విజయరామరావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఉత్సవాలకు ముఖ్యతిథులుగా హాజరు కావాలని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను ఆహ్వానించావారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వంతెన మీద నుంచి కిందకు దూకిన వ్యక్తిని ఆసుపత్రి తరలించిన ట్రాఫిక్ పోలీసులు



**ఖమ్మం కబురు న్యూస్, ప్రతినిధి**

ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహ కల్ప ప్రాంతానికి చెందిన పారుపల్లి ఉమేశ్ (22 yrs) అనే వ్యక్తి వ్యక్తిగత కారణాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకునేందుకు నగరంలోని కరుణగిరి మున్నేరు వంతెన పై నుంచి కిందకు దూకుడు. తానే మున్నేరు నీటి నుండి ఈత కొట్టుకుంటూ కాలు కు తగిలిన గాయలతో బయటకు రావడంతో స్థానికులు కరుణగరి మున్నేరు వంతెన వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వంతెన కిందకు వెళ్లి గాయపడిన వ్యక్తి ని ప్రాథమిక చికిత్స చేసి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. హెూటల్ లో వంట మాస్టర్ గా పనిచేస్తున్నట్లు సమాచారం....

# రెడ్డి జేఏసీ ప్రజా ప్రతినిధుల సన్మాన మహెూత్సవ సభ.

**రంగారెడ్డి జిల్లా కబురు న్యూస్,దినపత్రిక : అక్టోబర్ 1.**

ఈరోజు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మాన మహెూత్సవ కార్యక్రమానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిగారి ని ఆహ్వానించిన రెడ్డి జేఏసీ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి లావణ్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ మౌనిక రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు లిక్కి అనురుద్ర రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు సంధ్య రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నా పిల్లలకు వీళ్ల గురించి చెబుతాను: శోభితా ధూళిపాళ్ల

కబురు సినిమా అక్టోబర్ 1..

మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన అద్భుతం 'పొన్నియిన్ సెల్వన్-1'. ఈ సినిమా విడుదలై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా నటి శోభితా ధూళిపాళ్ల ఆ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. టీమ్‌తో కలిసి దిగిన ఫొటోను పంచుకున్నారు. ఆ ఫొటోకు ఆమె పెట్టిన క్యాప్షన్ అందరినీ ఆకర్షిస్తోంది. యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన 'పొన్నియిన్ సెల్వన్'లో అగ్ర నటీనటులు మెప్పించిన సంగతి తెలిసిందే. విక్రమ్, కార్తి, జయం రవి, త్రిష, ఐశ్వర్యారాయ్ బచ్చన్, శోభితా ధూళిపాళ్ల నటించారు. ఈ టీమ్ అందరితో దిగిన ఫొటోను శోభితా తాజాగా షేర్ చేశారు. 'వీళ్లందరూ ఎవెంజర్స్ అని నా పిల్లలకు చెబుతాను' అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతుండగా నెటిజన్‌లు టీమ్‌కు శుభాకాంక్షలు చెబుతున్నారు.తమిళనాట అత్యంత పాఠకాదరణ పొందిన నవల 'పొన్నియిన్ సెల్వన్'. కల్కి కృష్ణమూర్తి రచించిన ఈ నవల ఆధారంగా మణిరత్నం ఈ సినిమాను తెరకెక్కించారు. మొదటి భాగం సూపర్ హిట్ కావడంతో రెండో భాగాన్ని రూపొందించారు. అది కూడా మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. సినీ రంగంలో ఎంతో ప్రతిష్మాత్మకంగా భావించే ఎన్నో అవార్డులను ఈ సినిమా సొంతం చేసుకుంది. తాజాగా జరిగిన ఐఫా వేడుకలోనూ పలు విభాగాల్లో పురస్కారాలు అందుకుంది. ఉత్తమ నటుడిగా విక్రమ్ అవార్డు అందుకోగా.. క్రిటిక్స్ ఛాయిస్‌లో ఉత్తమ నటిగా ఐశ్వర్యారాయ్

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబో

## చిత్రంలో సప్తసరాగాలు దాటి.. ఫేం రుక్మిణి వసంత్



కబురు సినిమా అక్టోబర్ 1..

గ్లోబల్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీకి సీక్వెల్ కూడా రాబోతుంది. కాగా మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కూడా లాంఛ్ చేసి అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పాడు. ఆగస్టులో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ లాంచింగ్ ఈవెంట్ కూడా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పుడు రెండు వార్తలు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ చిత్రంలో సప్తసరాగాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని ఇన్‌సైడ్ టాక్.అంతేకాదు ఈ చిత్రం బంగ్లాదేశ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో ఉండబోతున్నట్టు ఇంకో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. బంగ్లాదేశ్‌కు వలస వెళ్లిన తెలుగు వాళ్లకు అండగా నిలిచే పాత్రలో తారక్ కనిపిస్తాడట. మొత్తానికి ప్రశాంత్ నీల్ పాన్ ఇండియా ప్రేక్షకులకు రీచ్ అయ్యేలా సినిమాను సిద్ధం చేస్తున్నాడని తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది. ఈ క్రేజీ వార్త అఫీషియల్ కానప్పటికీ మూవీ లవర్స్, ఫ్యాన్ మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.

# నిలకడగా రజనీకాంత్ ఆరోగ్యం



కబురు సినిమా అక్టోబర్ 1..

సూపర్ స్టార్ రజనీకాంత్ అస్వస్థతకు గురై ప్రస్తుతం చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా వైద్యులు తలైవాకి చిన్నపాటి సర్జరీ చేశారు. అనుభవగ్నులైన ముగ్గురు వైద్యులు రజనీకాంత్‌కు పొత్తికడుపు కింది భాగంలో స్టెంట్ వేశారు. ఈ ప్రక్రియ విజయవంతమైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం రజనీకాంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. రెండు లేదా మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రజనీకాంత్ సోమవారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను చెన్నైలోని అపోలో దవాఖానకు తరలించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సతీశ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక వైద్యుల బృందం సూపర్‌స్టార్‌కు చికిత్స అందిస్తున్నారు. ఇక తలైవా దవాఖానలో చేరిన విషయం తెలుసుకున్న ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం రజనీకి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.

# ప్రభాస్ మూవీలోకి మిథున్ చక్రవర్తి

**సలార్', 'కల్కి' సినిమాల సక్సెస్‌తో రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.**

కబురు సినిమా అక్టోబర్ 1..



ప్రభాస్ నెక్స్ట్ లైనప్‌తో కూడా ఫ్యాన్స్ ఖుషీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో సీతారామం చిత్రంతో నేషనల్ వైడ్‌గా క్రేజ్ సంపాదించుకున్న డైరెక్టర్ హను రాఘవాపుడితో ఓ సినిమా చేయనుండటం ఫ్యాన్స్‌కి మరింత కిక్కునిచ్చింది. ఫౌజి వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా తెరకెక్కనుంది. ఇప్పటికే ఈ సినిమాలో యూట్యూబ్ సెన్సేషన్ ఇమాన్వి ఇస్మాయిల్ తో పాటు లెజండరీ నటి జయప్రద నటించనుడటంతో సినీవర్గాలల్లో మూవీపై మరింత ఇంట్రెస్ట్ పెరిగింది. తాజాగా మరో లెజెండ్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ప్రకటించడటంతో ఫ్యాన్స్ మరింత సంబరపడిపోతున్నారు. ఇటీవల రిలీజైన 'కల్కి 2898 సినిమాలో బాలీవుడ్ సూపర్ స్టార్ బిగ్ బి అమితాబ్ బచ్చన్ ప్రభాస్ కోసం నటించి మెప్పించాడు. కేవలం యాక్ట్ చేశాడన్నట్లు కాకుండా సినిమాకే ఆయువు పట్టులా వ్యవహరించి తన యాక్టింగ్ ఇంప్యాక్ట్ చూపించాడు. తాజాగా భారతదేశ చలన చిత్ర రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ పాల్కే అవార్డ్ పొందిన మిధున్ చక్రవర్తిని హను రాఘవపూడి ఫౌజి సినిమా కోసం కాంటాక్ట్ అయ్యారు. ఆయన కూడా ఈ ప్రాజెక్ట్ కి ఓకే చెప్పేశారు. దీంతో మరోసారి ఇంకో బాలీవుడ్ లెజెండ్ ప్రభాస్ సినిమాలో కీలకం కానున్నాడు. గతంలో 'గోపాల గోపాల' చిత్రంలో నెగిటివ్ షేడ్స్‌లో తన నటన ప్రావీణ్యంతో తెలుగు ప్రజలకు ఆయన పరిచయమే. గోపాల గోపాల ఒరిజినల్ వెర్షన్ ఓ మై గాడ్ మూవీలోను ఇదే పాత్రలో ఆయన నటించి అవార్డులు సాధించారు. అలాగే దేశంలోనే మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్‌తో పాటు 3 నేషనల్ అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సాధించారు. కాగా ఈ సినిమాకి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా సుదీప్ ఛటర్జీ సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు.




# బేబీజాన్ షూట్‌లో పాల్గొననున్న సల్మాన్



కబురు సినిమా అక్టోబర్ 1..

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్‌లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడని తెలిసిందే. ఓ వైపు లీడ్ యాక్టర్‌గా చేస్తూనే.. మరోవైపు కామియో రోల్‌లో కూడా కనిపించబోతున్నాడు. ఈ స్టార్ యాక్టర్ గెస్ట్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్ నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ బాలీవుడ్ డెబ్యూ ప్రాజెక్ట్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సల్మాన్ ఖాన్ ఈ మూవీ షూట్‌లో ఎప్పుడు జాయిన్ అవుతాడనే దానిపై ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం అక్టోబర్ మొదటి వారంలో బేబిజాన్ చిత్రీకరణలో జాయిన్ కాబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో వరుణ్ ధవన్, సల్మాన్ ఖాన్‌పై వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేయబోతున్నారట. ఈ సినిమాను డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. బేబిజాన్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.





# నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు.. 'అన్‌మ్యాచ్‌బుల్'

## రామ్‌చరణ్‌కు సమంత కితాబు

కబురు సినిమా అక్టోబర్ 1..

హీరో రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ నుంచి తాజాగా 'రా మచ్చా మచ్చా..' అంటూ రెండో పాట విడుదలైంది. ఈ పాట ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్‌పై ఉపాసన, సమంతలు ప్రశంసలు కురిపించారు. రామ్‌చరణ్ తన పాటను షేర్ చేస్తూ.. 'ఈ భారీ పాటను నేను ఆనందించినట్లు.. మీరూ ఆనందిస్తున్నారని ఆశిస్తున్నా' అని రాశారు. ఈ పోస్ట్‌పై ఉపాసన స్పందిస్తూ.. మిస్టర్ సీ.. మీ డ్యాన్స్‌తో హై ఓల్టేజ్ పుట్టించారని రిప్లై ఇచ్చారు. ఇక, సమంత స్పందిస్తూ.. నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు అంటూ.. 'అన్‌మ్యాచ్‌బుల్' అని పేర్కొన్నారు. దానికింద ఫార్మల్ ప్యాంట్, షర్ట్ ధరించి ఎవరు ఇలా డ్యాన్స్ చేయగలరు.. అంటూ రాసుకొచ్చారు. ఇదిలాఉండగా.. రామ్‌చరణ్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో 'గేమ్‌ఛేంజర్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని 'రా మచ్చా మచ్చా'... పాటని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకి తమన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. నకాశ్ అజీజ్ ఆలపించారు. ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్‌తో కియారా అద్వానీ, అంజలి, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, జయరామ్, నవీన్‌చంద్ర, ప్రకాశ్‌రాజ్‌తో పాటు పలువురు కీలక ప్రాతల్లో నటిస్తున్నారు.



Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com